# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 23 | మార్చి | 2025 | పేజీలు: 4


## ఇల్లు అద్దెకిచ్చే ఓనర్లు జాగ్రత్త

**మట్కా గేమింగ్, పేకాట ఆడితే ఇల్లు జప్తు అవుతుంది**

అసాంఘిక,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నిర్వహిస్తే ఇల్లు, భవనాల జప్తు

ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో నలుగురు మట్కా జూదరుల పై కేసు

రూ 10200/- నగదు, పెద్ద ఎ త్తున మట్కా చీటీలుస్వాధీనం

అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

3

## కవ్వాల్ టైగర్ జోన్‌లోని గిరిజనుల

# సమస్యలను పరిష్కరించండి

ఫారెస్ట్ అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు

3 ఫేస్ కరెంటు సరఫరాకు ఆటంకాలు సృష్టిస్తున్నారు

డిగ్రీ అతిథి అధ్యాపకులకు 12 నెలల జీతభత్యాలు ఇవ్వాలి

అభివృద్ధి పనుల కోసం వాడే ఇసుకకు అనుమతులు ఇప్పించాలి

అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై గళమెత్తిన

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

2



## గోదాంలోనే అక్రమ యాపారం

**ప్రభుత్వ బియ్యాన్ని**

**అక్రమంగా అమ్ముకుంటున్న గోదాం ఇంచార్జి.?**




ప్రజాజ్యోతి మార్చి 22(చెన్నూర్) ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పోషకాహారం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తోంది. కానీ కొంతమంది అవినీతి పరుల కారణంగా నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో దారుణంగా విఫలం అవుతున్న ఆరోపణలు

..మిగతా 2లో

## విద్యతోనే మంచి భవిష్యత్

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 22, (ప్రజా జ్యోతి)** విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్కరూ వి ద్య పైనే ప్రత్యేక దృష్టి సారిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం అదిలాబాద్ రూరల్ మండలం చించు ఘాట్ నిర్మాన్ , సర్వీస్ నౌ సంస్థ దత్తత తీసుకున్న గ్రామాన్ని సందర్శించి, లైవ్ వుడ్ కిట్స్ లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా పంపిణీ

..మిగతా 2లో

# కవ్వాల్ టైగర్ జోన్‌లోని గిరిజనుల సమస్యలను పరిష్కరించండి



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 22, (ప్రజా జ్యోతి)** కవ్వాల్ టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు అభివృద్ధి పనులను అడ్డు కుం టున్నారని,తక్షణమే అభివృద్ధి పనులు జరిగేలా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టాల ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం తెలంగాణ శాసన సభలో ఖా నాపూర్ నియోజకవర్గంలోని సమస్యలపై గళమెత్తారు. ఫారె స్ట్ ప్రాంతాల్లోని గ్రామాల్లో 3ఫేస్ కరెంటు అందించడానికి, సరఫ రా కు అధికారులు అడ్డు కుం టున్నారని తద్వారా గిరిజను లు పంటలు పండించు కోలేక పోతున్నారని అన్నారు. సిరి కొండ మండలంలోని వాయి పేట్ పరిసర ప్రాంతాల్లో అనేక మంది గిరిజనులు త్రీఫే స్ కరెం టు లేక అల్లాడుతున్నారని, వీరంతా వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారని, త్రిఫేస్ కరెంటు సౌకర్యం క ల్పిం చినట్లయితే పుష్కలంగా పం టలు పండించుకుని అభివృద్ధి చెందుతారని ఆయన పేర్కొ న్నారు. కడెం మండలంలోని గంగాపూర్ పరిసర ప్రాం తాల లో 3 ఫేస్ కరెంటు ఏర్పాటు చే స్తే ఫారెస్ట్ అధికారులు ఆ గ్రామ ప్రజలను కార్యాలయాలకు పి లిచి ఇబ్బందులకు గురిచేసి అ భివృద్ధి పనులకు ఆటంకం కలి గిస్తున్నారని పేర్కొన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు దాదా పు పూర్తి అయ్యాయని ఫారెస్ట్ స మస్యల కారణంగా ఆటంకం కలుగుతుందని, సమస్య పరి ష్కారానికి ప్రభుత్వం కృషి చే యాలన్నారు. దస్తురాబాద్ మండలంలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఫారెస్ట్ అధికారు లు అడ్డుకుంటున్నారని,అటవీ శాఖ మంత్రి తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆది లాబాద్, సహా మంచిర్యాల, నిర్మల్, ఫారెస్ట్ అధికారులకు ఆదేశాలు జారీచేసి అభివృద్ధి సక్రమంగా జరగడానికి కృషి చేయాలని కోరారు. నియోజ కవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇసుక ర వా ణాకు అనుమతులు ఇవ్వా లని కోరారు. ప్రభుత్వ డిగ్రీ క ళాశాలలో అతిథి అధ్యా పకు లుగా విధులు నిర్వహిస్తున్న అ ధ్యాపకులకు 12 నెలల జీతం ఇవ్వాలని, వాటినే ఆటో రేనివ ల్ పద్ధతిలో ఎంపిక చేసుకోవాలన్నారు.

# గోదాంలోనే అక్రమ యాపారం

మొదటి పేజీ తరువాయి...



వస్తున్నాయి. శనివారం చెన్నూర్ ఎఫ్సీఐ గోదాంలో గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది. విద్యార్థులకు చేరాల్సిన సన్న బియ్యం స్వయంగా గోదాం ఇంచార్జి కొందరు దళారుల సహకారంతో అమ్మకానికి సిద్ధం చేస్తూ స్థానికులకు పట్టుబడ్డాడు. ఇదేంటని సంతోష్ ను స్థానికులు నిలదీయగా పొంతన లేని సమాధానాలు చెపుతూ గోదాముకు తాళం వేసుకు వెళ్లినట్లు స్థానికులు అసహనం వ్యక్తం చేశారు.

### గత కొన్నేళ్లుగా సాగుతున్న అక్రమ వ్యాపారం..

ప్రభుత్వ గోదాం లో నిల్వ ఉన్న బియ్యాన్ని తెల్ల సంచుల్లో నింపి, మార్కెట్లో అమ్మే ప్రయత్నం చేస్తున్నట్లు గుర్తించిన కొందరు స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయగా, తన అక్రమ పనులు బయటపడతాయనే భయంతో ఇంచార్జి గోదాంకు తాళం వేసుకుని పరారైనట్లు వారు తెలిపారు. పిల్లల ఆరోగ్యం, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ ఇలాంటి అవినీతిపరుల వల్ల వృథా అవుతున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అక్రమాలు అధికారుల సహకారంతోనే జరుగుతున్నాయని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బియ్యం తరలింపు పై సమగ్ర దర్యాప్తు జరిపి, అసలు నిందితులను శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పెరుగుతున్న ప్రభుత్వ నిల్వల దుర్వినియోగం గతంలోనూ జరిగిన దాఖలాలు లేకపోలేదని, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, పౌష్టికాహార సరఫరాలో అక్రమాలు వెలుగు చూసిన ఘటనలు ఉన్నప్పటికీ బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా గోడములో జరుగుతున్న అక్రమాలపై లోతైనా విచారణ చేపట్టాలని పిల్లల ఆరోగ్యం, వారి భవిష్యత్తుకు ప్రమాదంగా మారే ఇలాంటి అక్రమాలపై ప్రభుత్వం సత్వరమే స్పందించి, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### కాసుల కోసం పేద విద్యార్థుల కడుపు కొడతారా..

### బడికెల మధునయ్య, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు



ప్రభుత్వం నుండి వచ్చే జీతాలు చాలనట్లుగా నిరుపేద విద్యార్థులకు అందాల్సిన సన్నబియ్యాన్ని కూడా అధికారులే అమ్ముకోవడం సిగ్గుచేటు. కాసుల కోసం విద్యార్థుల కడుపు కొట్టి జేబులు నింపుకోవడం సమంజసం కాదు. బడి పిల్లలకు పౌష్టికాహారం కోసం అందిస్తున్న సన్నబియ్యాన్నే వదలని ఇలాంటి అధికారులు వచ్చే నెలలో నిరుపేదలకు రేషన్ కార్డుపై అందనున్న సన్నబియ్యాన్ని సైతం భారీగా దోచుకునే అవకాశం లేకపోలేదని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి సన్నబియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకొని, వారిని విధుల నుండి తొలగించాలని సీపీఐ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.



## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**బెల్లంపల్లి,మార్చి 22(ప్రజాజ్యోతి)** విద్యుత్ షాక్‌తో గేదె మృతిచెందిన సంఘటన మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపెట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాసిపేట గ్రామం కు చెందిన పెద్దపెల్లి సుబ్బక్క అనే రైతు గేదె సాయంత్రం బర్ల మంద నుంచి ఇంటికి వచ్చే క్రమంలో అక్కడ ఉన్న విద్యుత్ పోలు ఎర్తు వైరుకు తగిలి అక్కడి కక్కడే మృతి చెందినది. గేదే విలువ సుమారు 80,000 లు ఉంటుందని బాధితుడు తెలిపారు.గేదే పాలతో కుటుంబాన్ని పోషించు కుంటున్న రైతు గేదే మృతి చెందడం తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కావున ప్రభుత్వం తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధిత రైతుకు న్యాయం చేయాలి, అక్కడ ఉన్న విద్యుత్ పోలు ఎర్తు వైరు మరమ్మతులు చేపించి ఇలాంటి సంఘటన మరల పురాణమృతం కాకుండా చూడాలని గ్రామీణ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## నిత్యవసర సరుకులు అందజేసిన పూర్వ విద్యార్థి

**రామకృష్ణాపూర్, మార్చి 22 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో క్లర్క్ గా పని చేసిన ఎబెనేజర్ గత నాలుగు సంవత్సరాల క్రితం పక్షవాతంతో నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. అదే పాఠశాలలో 2013 -14 బ్యాచ్ చదివిన పూర్వ విద్యార్థి తుంగపిండి ప్రవీణ్ శనివారం తన జన్మదినాన్ని పురస్కరించుకొని తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్, వారి మిత్రబృందంతో కలిసి అశోక్ నగర్ లో నివాసం ఉండే ఎబెనేజర్ ఇంటికి వెళ్లి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా తవక్కల్ పాఠశాల ప్రిన్సిపాల్ కొలిపాక రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం తుంగ పిండి ప్రవీణ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్, మిత్రులు దేవేందర్, పాషా, గౌస్, పెరాల రాజు, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే మంచి భవిష్యత్

మొదటి పేజీ తరువాయి...

చేశారు. శనివారం అదిలా బాద్ రూరల్ చించుఘాట్ గ్రామాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ నిర్మాణ్, సర్వీస్ నౌ సంస్థ దత్తత తీసుకొని గ్రా మాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి ది ద్దుతున్నారని అభి నందిం చారు.గ్రామం లో మౌళిక వస తుల తో పాటు విద్య, వైద్యం, ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నదని, ఆ సంస్థ నుండి వచ్చిన 20 మంది గ్రామాలను దత్తత తీసుకొని అ భివృద్ధి కార్యక్రమాలు చేపడు తున్నారని అన్నారు.ఈ సంద ర్భంగా 34 కుటుంబాలు ఈ గ్రామం లో ఉన్నాయని, వీటి తో పాటు 17 గ్రామాలను దత్త త తీసుకోవడం జరిగిందన్నా రు. ఈ సంస్థ గత 5 సంవత్స రాల నుండి సేవలు అందిస్తు న్నారని అన్నారు.దిశ మోడల్ స్కూల్ ద్వార నాణ్యమైన వి ద్యను విద్యార్థులకు అందిస్తు న్నారని , విద్యార్థులు మంచిగా చదువుకొని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, గ్రామా ల నుండి ఐఏఎస్, ఐపీఎస్ లు కావాలని కోరారు.అనంతరం ఐరన్ తో చేసిన ఎడ్ల బండ్ల ను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, సంభందిత అధికారులు, తది తరులు పాల్గొన్నారు.





# ధర్మానికి ప్రతికలు సరస్వతీ శిశు మందిరాలు

### అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం యాదవ్

### ఘణంగా శ్రీ సరస్వతీ శిశు మం దిర్ పాఠశాల 44వ వార్షికోత్స వం

**ఇచ్చోడ రూరల్ మార్చి 22, (ప్రజా జ్యోతి)** దేశానికి ధర్మానికి ప్రతీకలుగా శ్రీ సరస్వతీ శిశు మందిరాలు నిలుస్తున్నాయని అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బలి రంజాన్ అన్నారు. శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇచ్చోడ పాఠశాల 44 వ వార్షికోత్స వం శనివారం కన్నుల పండుగ గా జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బలరాం జాదవ్ పాల్గొన్నా రు. పూర్వ విద్యార్థులుఆర్యన్ మహారాజ్ ,అన్నేల లక్ష్మణ్ లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. సరస్వతీ శిశు మంది రాలు భారత దేశానికి,ధర్మానికి ప్రతీకలుగా ఉన్నాయని కొని యాడారు. ముఖ్య వక్తగా విచ్చిన సరస్వతీ విద్యాపీఠం ఆదిలాబాద్ విభాగ్ కార్యదర్శి కట్టా నాగాచారి మాట్లాడుతూ సరస్వతీ శిశు మందిరాలలో చదువుతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలు, దేశభక్తి అల వడతాయి అని, ఆధార భూత విషయాలైన శారీరక, మానసి క, నైతిక, ఆధ్యాత్మిక విషయా లు శిశు మందిరాలలో నేర్పిస్తా రని అన్నారు. అనంతరం వి ద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన లు ఆకట్టుకున్నాయి. చెక్కభ జన, యోగ్ చాప్, పిరమిడ్స్, కోలాటం, బృందాభినయ నృ త్యాలు అలరించాయి. ఈ కా ర్యక్రమంలో గ్రామాభవృద్ధి క మిటీ సభ్యులు, పాఠశాల క మిటీ సభ్యులు, ప్రధానాచా ర్యులూ,ఆచార్యులు పాల్గొ న్నారు.

# అవినీతికి పాల్పడుతున్న జైనథ్ మార్కెట్ చైర్మన్‌ను సస్పెండ్ చేయాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 22, (ప్రజా జ్యోతి)** నీకు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న జైనథ్ మార్కె ట్ కమిటీ చైర్మన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.గత బి ఆర్ ఎస్ ప్రభు త్వంలో రైతు సంక్షేమమే ల క్ష్యంగా పనిచేయడమే తప్ప, అవినీతికి పాల్పడ్డ దాఖలు లేకుండా కట్టుదిట్టమైన చర్య లు తీసుకోవడం జరిగిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు లకు తీవ్ర అన్యాయం చేస్తూ అ క్రమాలకు పాల్పడటం జరుగు తుందని అన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న జై నథ్ మార్కెట్ కమిటి చైర్మన్ ను వెంటనే పదవి నుండి తొల గించాలని, రైతులకు న్యాయం జరిగేలా వారి తరపున పెద్ద ఎ త్తున ఆందోళనలు చేపడతా మని బీ.ఆర్.ఎస్ పార్టీ జైనథ్ మండల ప్రధాన కార్యదర్శి గణే ష్ యాదవ్ స్పష్టం చేశారు. జి ల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామ లాదేవికి కార్యాలయంలో విన తి పత్రాన్ని అందజేశారు. జైన థ్ మార్కెట్లో అవినీతికి పాల్ప డ్డ మార్కెట్ చైర్మన్ పై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చే శారు. పట్టణంలోని పార్టీ కా ర్యాలయంలో శనివారం ఏర్పా టు చేసిన మీడియా సమావే శంలో ఆయన పాల్గొని జైనథ్ మార్కెట్ కమిటి చైర్మన్ వైఖరి ని తీవ్రంగా ఖండించారు. శనగ కొనుగోళ్ళలో అమాయక ము ఖద్దముల నుండి జైనథ్ మార్కె ట్ చైర్మన్ డబ్బులు వసూలు చేశారని, సాక్ష్యాలతో సహా అ వి బయటకు వచ్చాయని, ఈ సందర్భంగా గణేష్ యాదవ్ అ న్నారు. వీరి కారణంగా కొనుగో ళ్ల సమయంలో రైతులు ఇబ్బం దులు పడుతున్నారని పేర్కొ న్నారు. అవినీతికి పాల్పడిన సదరు చైర్మన్ ను వెంటనే పద వి నుండి తొలగించాలని, ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి స్పం దించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి పెట్టింది పేరన్న విష యాన్నీ మరోసారి రుజువు చే శారని ధ్వజమెత్తారు. ఈ కార్య క్రమంలో గణేష్ యాదవ్, దు మ్మాల దేవన్న, లచ్చారెడ్డి, మే డిపట్ల స్వామి, జక్కుల అడె ల్లు, గొడుగుల ఆడేళ్లు, తదిత రులు పాల్గొన్నారు.

## కొమురం భీం కాలనీ వాసుల సమస్యలు

# పరిష్కరించే వరకు పోరాటం





### కొమరం భీమ్ కాలనీ ఆదివా సీల తక్షణ మౌలిక సమస్యలు పరిష్కరించడంలో జిల్లా అధి కారులు, రాష్ట్ర ప్రభుత్వం విఫ లం కలెక్టరేట్‌ను ముట్టడించిన కొమరం భీమ్ కాలనీ ఆదివాసి గిరిజనులు కలెక్టరేట్లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నం అడ్డగించిన పోలీసులు .. కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత పారి పోలీసు బందోబస్తు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 22, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా మావల మండలం కొమరం భీమ్ కాల నీలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని తమ కుటుంబా ల ను పోషించు కుంటున్న ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసి గిరిజనులు డిమాండ్ చేశారు ఈమెరకు తాము పోరాటం చేస్తున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆగ్రహిస్తూ శనివారం ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ ముట్టడిం చారు. తుడుందెబ్బ ఆధ్వర్యం లో జరిగిన ఈ కలెక్టరేట్ ముట్టడి కొద్దిసేపు ఉద్రిక్తత కు దారితీసింది. ఆదివాసి గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి కలెక్టరేట్లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు దీంతో అక్కడ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి వారిని కలెక్టర్ రోట్ లోకి దూసుకెల్లకుండా అడ్డుకున్నారు. దీంతో ఇరువు రి మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గూడెం గణే ష్ మాట్లాడుతూ సమస్యల సాధన కోసం పోరాటం చేస్తే ఏమాత్రం పరిష్కరించకుండా తమను మరింత రెచ్చగొడుతు న్నారని, తీవ్రవాదం వైపు ఉసి గొలుపుతున్నారని ఆరోపిం చారు. కొమరం భీం కాలనీ నుండి వెళ్ళగొట్టడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్న కళ్లెం భూమారెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది ఆ యా రాజకీయ పార్టీల నాయ కులు రెవిన్యూ అధికారుల కుటీలనితిని ఖండించారు. అదిలాబాద్ పట్టణంలోని మా వల మండల కేంద్రములోని బట్టీ సవర్గాం శివారం సర్వే నెంబర్ 72,లో కొముురం భీం కాలనీ ఆదివాసిలు స్థిర నివా సం ఉంటున్న కోముురం భీమ్ కాలనీ ఆదివాసిలకు ఇంటి స్థలాలకు పట్టాలు, నీళ్లు, కరెం టు, విద్యా, వైద్యం, రోడ్డు, ర వాణా సౌకర్యాలు కల్పించ కుండా విశ్వ ప్రయత్నం చేస్తు న్నారని ఆరోపించారు. కొంత మంది బిఆర్ఎస్, బిజెపి కాం గ్రెస్ పార్టీల నాయకులు కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపా రులు రెవిన్యూ అధికారులతో కుమ్మకై కోట్ల రూపాయలు ఒ ప్పందం చేసుకుని ఆదివాసిల కు అభూమి చేందకూండా వి శ్వ ప్రయత్నలు చేస్తున్నారని, వీరి యొక్క కుటీలనీతిని అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని తు డుం దెబ్బ తరుపున విజ్ఞప్తి చేశారు. ఆదివాసీల గుడిసెల జోలికి వచ్చే కొంత మంది రియ ల్ ఎస్టేట్ వ్యాపారులు , కొంత మంది బిఆర్ ఎస్, బిజెపి, కాం గ్రెస్, పార్టీల నాయకులు కొంత మంది రెవెన్యూ అధికారులుకు వారి యొక్క పిల్లలకు, మనమ లు మనుమరాలుకు వారి కుటుంబ సభ్యులకు ఆదివాసీ ల ఆదివాసి వనదేవతల ఊసు రు తగిలి కాలగర్భంలో కలిసి పోతారని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కకి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దన సరి సీతక్కకి కూడా తప్పుడు సమాచారం ఇచ్చి కొముురం భీమ్ కాలనీకు మంత్రులు రాకుండా మిస్ గ యిడ్ చేస్తున్నారని అన్నారు. కోముురం భీమ్ కాలనీ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు, కరెంటు, త్రాగునీరు, విద్య, వైద్యం, రో డ్డు, రవాణా సౌకర్యం అందిం చ కూండా కొందరు భూస్వాములు భయబ్రాంతు లకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వివిధ పార్టీల నాయకులు అధికారులు తమ మొండి వైఖరి విడనాడి కొమరం భీం కాలనీ ఆదివాసి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చే శారు. లేనట్లయితే ఎంత పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించా రు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కో కన్వీనర్ గోడెం గణేష్ తో పాటు వెట్టి మనోజ్ జిల్లా ప్రధా న కార్యదర్శి ,గోడం రేణుక ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు,ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సం ఘం జిల్లా ఉపాధ్యక్షురాలు, సోయం లలిత ఆదివాసి మ హిళా సంఘం డివిజన్ అధ్య క్షు రాలు,సలాం వరుణ్ ఆది వాసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,మేశ్రం నాగ్ నాథ్, డివిజన్ ప్రదాన కార్య దర్శి బోథ్,పందుర్ సంతోష్ విద్యార్థి సంఘం నాయకులు, కుంర యాదవ్ రావు జీల్లా ఉ పాధ్యక్షులు, సిరికోండ మండల అధ్యక్షులు, అత్రం గణపతి డివిజన్ ఉపాధ్యక్షుడు,వెడమ ముకుందరావు మావల మం డల అధ్యక్షుడు, మేశ్రం కేసవ్ అదిలాబాద్ రురర్ మండల అధ్యక్షులు, ఆత్రం భుజంగ రావు రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు,మెస్రం తులసిరామ్ రైతు సంఘం డివిజన్ ఉపా ధ్యక్షులు,కుంర శ్యాంత బాయి, అనుసూయబాయి,పుస్నక నా గోరావు,దుర్వ జుగదిరావు,సోయం బింరావు, కుంర గోవిం ద్, తదితరులు పాల్గొన్నారు.

# దాబా హెూటల్లు బహుపరాక్





### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 22, (ప్రజా జ్యోతి)** దాబా హెూటల్లో యజమాను లు పరిమితిని, హద్దు మించి వ్యవహరించవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ హెచ్చ రించారు. నిత్యం స్థానిక పోలీ సులు దాబా హెూటళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించా రు. దాబాలలో అసాంఘిక కా ర్యకలాపాలకు అడ్డుకట్ట వే యాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి మా దకద్రవ్యాలు,మత్తు పదార్థాలు ధాబాలలో లభ్యమైన చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అ సాంఘిక కార్యకలాపాలు నిర్వ హించకుండా ఉండాలని, దా బాలు సరైన పద్ధతిలో వ్యాపా రం నిర్వహిస్తూ ఉండాలని తె లిపారు. చట్టాన్ని అతిక్రమించి న వారిపై కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు. శనివారం నేరేడిగొండా ప్రాంతంలోని ధా బాను ఎస్పీ సందర్శించి పరిశీ లించారు, చట్ట వ్యతిరేకంగా దాబాల నిర్వహిస్తు, అతిక్రమిం చిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.